18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 16 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# ప్రారంభానికి నోచుకోని పంబలేరు వంతెన

ఎమ్మెల్యే దృష్టి సారించాలి... పట్టణ ప్రజల ఆకాంక్ష



**గూడూరు, మేజర్‌న్యూస్:** మద్రాస్-కొలకత్తా (పాత) జాతీయ రహదారిపై గూడూరు వద్ద పంబలేరు నదిపై నిర్మించిన పైవంతెన ప్రారంభానికి నోచుకోదా అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గూడూరు పట్టణం విస్తరణకు ముందు మద్రాస్-కొలకత్తా రహదారి పట్టణం మద్యలో ఉండడంతో క్రమేణ రాక పోకలు పెరగడంతో ప్రజల ఇబ్బందుల నేపథ్యంలో నూతన నిర్మాణంలో భాగంగా గూడూరు పట్టణానికి తూర్పున జాతీయ రహదారి-5 ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పాత రహదారి కేవలం అంతర్గత రవాణ, నెల్లూరుకు దగ్గర రహదారిగా మారింది. అయితే వర్షాల సమయంలో ప్రతి ఏడాది పంబలేరు ఉధృతంగా ప్రవహిస్తూ రాక పోకలకు ఇబ్బందిగా ఉండేది. వరదల సమయంలో పలు ప్రమాదాలు కూడ చోటు చేసుకున్నాయి. మొదట గూడూరు ఇన్‌చార్జ్‌గా ఉన్న పనదాక కృష్ణయ్య పట్టణ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 6కోట్ల రూపాయల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రతిపాదనల దశలోనే ప్రభుత్వం మారడంతో వంతెన అకెక్కింది. 2014-19 సంవత్సరాల మద్య గూడూరు ఎంఎల్‌ఏగా మొదటి సారి ఎంపికైన స్థానికుడు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ గూడూరు పట్టణ ప్రజల ఎన్నో దశాబ్దాల కలను అప్పట్లోనూ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పైవంతెన నిర్మాణానికి 2019 జనవరి 1న

మిగతా 8లో



## వెట్టిచాకిరి నుండి విముక్తికి చర్యలు చేపట్టండి

4 లో

చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

## జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడప్ డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా ఏప్రిల్ నెల 19వ తేదిన శనివారం స్థానిక ప్రభుత్వ పి.వి.కె.ఎన్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నందు నిర్వహించే జాబ్ మేళాలని ఉద్యోగ అర్హత కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాలకు సంబందించిన గోడ ప్రతులను మంగళవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు చిత్తూరు శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఇరువురు మాట్లాడుతూ ఈ నెల 19 న శనివారం స్థానిక ప్రభుత్వ పి.వి.కె.ఎన్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నందు నిర్వహించే జాబ్ మేళాలని ఉద్యోగ అర్హత కలిగిన యువతీ యువకులు సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అన్ని పంచాయితీ వార్డ్ సచివాలయా లోని పరిధిలో ఉన్న ఉద్యోగార్హులను గుర్తించి వారికీ సమాచారం చేరవేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ జాబ్ మేళాకు దాదాపు 20 కంపెనీలు 1000 ఖాళీలతో విచ్చేయుచున్నాయని, కనీస

మిగతా 2లో



## అంతా మా ఇష్టం.. ఎప్పుడైనా వస్తాం..

**అనకవోలులో అనధికారంగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు**

**రీ జాయినింగ్ ఆర్డర్ లేకనే విద్యార్థులకు పాటలు చెబుతున్న వైనం**

**పట్టించుకోని మండల విద్యా శాఖ అధికారులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అనకవోలు గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ఓ ఉపాధ్యాయురాలు అనధికారంగా విధులు నిర్వహిస్తుంది. వివరాలల్లోకి వెళితే ఈ ఉపాధ్యాయురాలు గత రెండు సంవత్సరాల ముందు మెడికల్ లీవ్ పెట్టారు. ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఏ ఉపాధ్యాయుడైన మూడు నెలలు మెడికల్ లీవ్ పెడితే మండల పరిధిలో, ఆరు నెలలు మెడికల్ లీవ్ పెడితే జిల్లా పరిధిలో అంతకు మించి మెడికల్ లీవ్ పెడితే రాష్ట్ర కమిషనర్ స్థాయిలో రీ పోస్టింగ్ ఆర్డర్ తెచ్చుకోవాలి. ఇవేమి లేకనే ఆమె ఆ పాఠశాలలో అనధికారంగా విధులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులురాలు విధులు నిర్వహిస్తున్న ఇంత వరకు ఒక్క రూపాయి కూడ శాలరీ మండల విద్యా శాఖ పెట్టడం లేదు. అయిన ఆమె ఎందుకు విధులు నిర్వహిస్తున్నారనే విషయంపై పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నించుకుంటున్నారు. ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారిని వివరణ కోరగా ఈ ఉపాధ్యాయురాలిపై ఎలాంటి చర్యలు తీసుకోనట్టుగా తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




## ఉపాధి హామీ పథకంలో అంతా అవకతకలే

**ఏపీఓపై చర్యలు... తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్**

**కోట, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం కోట మండలంలో గతంలో ఎన్నడూలేని విధంగా అవినీతి అవకతవ కలుగా తయారయింది. ఎంతో సదుద్దేశంతో నిరుపేదల ఆకలి తీర్చడానికి రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దుర్వినియోగానికి గురి అవుతుంది. ఎఫ్ఏ లు, టి ఏ లు, ఏపీఓకు ఈ పథకం కాసుల వృక్షంగా తయారయింది. వ్యాపారస్తులు నాయకులను, తమకు నచ్చినవారిని, నాకు ఇష్టమైన వారిని, తమ మాట వినే వారిని మస్టర్లలో చేర్చి వారికి కొంత సొమ్మును మట్టజెప్పి మిగిలిన సొమ్మును మూకుమ్మడిగా కాజేస్తున్నారు. పనికి సంబంధించిన కొలతల్లో కూడా తప్పుడు కొలతలు నమోదు చేసి పేదల సొమ్మును నొక్కేస్తున్నారు. మస్టర్లలో సంతకాలు లేకుండానే పేమెంట్లు కొట్టేస్తున్నారు. మూడుదినాల పనికి 12రోజుల పేమెంట్స్‌తో స్వాహా చేస్తున్నారు. వర్క్‌ఫైల్స్‌ను అసంపూర్తి చేసి, మస్టర్లనే మాయం చేస్తున్నారు. సౌకర్యాలు కల్పించకుండానే, కల్పించినట్లు రికార్డులు సృష్టించి ప్రభుత్వ సొమ్మును స్వాహా చేస్తున్నారు. మస్టర్‌లో పని ఒకరిది, పని చేసేది మరొకరు, వచ్చిన సొమ్మును

మిగతా 8లో



## జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోండి

(మొదటిపేజీ తరువాయి)



విద్యార్హత 10వ తరగతి నుండి డిగ్రీ ఫెయిల్, పాస్ అయిన 18 సం నుండి 35సం మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం. గుణశేఖర్ రెడ్డి, పీవీ కెన్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జీవన్ జ్యోతి, జిల్లా ప్లేస్మెంట్ అధికారి చైతన్య కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన వివరాల కొరకు నారాయణ రావు 9985442270, నాగరత్నం 8520048041.

## ఉపాధి పనులను పరిశీలించిన డ్వామా పీడీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో నిర్మాణంలో ఉన్న వాన నీటి సంరక్షణ గుంటల నిర్మాణాన్ని డ్వామా పిడి శ్రీనివాసప్రసాద్ పరిశీలించారు. మంగళవారం పాలిచర్లవారిపాళెం, గూడూరు, తదితర గ్రామాల్లో ఫాం పాండ్ పనులను పరిశీలించారు. వీటి నిర్మాణంతో గ్రామాలకు మరిన్ని అభివృద్ధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఉపాది పనుల్లో ఎంత మంది కూలీలు పని చేస్తే అదే స్థాయిలో మెటీరియల్ కాంపోనెంట్ కింద రహదారులు, మురుగు కాలువలు, స్మశానాల అభివృద్ధికి నిధులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో పశువులకు నీటి సౌకర్యం కల్పించేందుకు తొట్టెల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఎపిఓ గిరి, ఆయా గ్రామాల క్షేత్ర సహాయకులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు వద్దూరు గ్రామం నందు ఉన్న ప్రజలకు సమాజంలో జరిగే పలు రకాల అగ్ని ప్రమాదాలు గృహమునందు నిత్యం మనం వాడే ఎల్‌పిజీ గ్యాస్ సిలిండర్లు వలన జరిగే ప్రమాదాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కరపత్రాలు పంచి అగ్ని సురక్షత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి మనోగరన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఉపముఖ్యమంత్రికి సన్మానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైసీపీ అడ్వైజరీ కమిటీ సభ్యులుగా నియమితులైన మాజీఉపముఖ్యమంత్రి నారాయణ స్వామిని వెదురుకుప్పం మండలంలోని వైసీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. పుత్తూరులోని మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు, వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు రాధిక పురంధర్ రెడ్డి, పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి, వైసీపీ నాయకులు పుత్తూరు పురంధర్ రెడ్డి, గఫూర్, సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో మహాభారత ఉత్సవాలు జరుపుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో మహాభారతం ఉత్సవాలను జరుపుకోవాలని నగరి డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ పేర్కొన్నారు. మంగళవారం వెదురుకుప్పం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో త్వరలో జరగనున్న మహాభారతం ఉత్సవాల్లో అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు చేపట్టనున్నట్లు డిఎస్పి సూచించారు. ఉత్సవాల్లో ఆకతాయిల ఆగడాలను అరికట్టి, ఉత్సవాలను సజావుగా జరిగే విధంగా చూడాలని అధికారులను, ఆలయ కమిటీ ధర్మకర్తలకు సూచించారు. మండలంలో జల్లికట్టులను నిర్వహించరాదని డీఎస్పీ సూచించారు. కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



## పీఠాధిపతికి వైకాపా నాయకులు సత్కారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సద్గురు విద్యా ప్రకాశానందగిరి స్వామి 112 వ జన్మదినం వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పాదుక పూజల్లో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. పాదుక పూజలు అనంతరం సద్గురు విద్యా ప్రకాశానందగిరి స్వామి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించుకున్నారు. ఆశ్రమ పీఠాధిపతులు విద్యా స్వరూపానందగిరి స్వామీజీని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రం, గజ పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు విద్యా స్వరూపానందగిరి స్వామి ఎమ్మెల్సీ డాక్టర్ సుబ్రహ్మణ్యం, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ప్రసాదాలు బహూకరించారు. ఆశ్రమాలు ఆధ్యాత్మిక చింతను వ్యాపింప చేస్తాయని, ప్రజా ప్రతినిధులు సమాజ హితం కోసంకృషి చేయాలని విద్య స్వరూపానందగిరి స్వామీ సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, పెట్ట జనార్ధన్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్,మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్, మురళి, ముని కృష్ణారెడ్డి, వేలూరు రమేష్, విజయ్ కుమార్ రెడ్డి, సుధాకర్, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## సన్ ప్రైమ్ హాస్పిటల్‌లో అరుదైన చికిత్స

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని సన్ ప్రైమ్ హాస్పిటల్ లో పుత్తూరుకి చెందిన 20 సం.ల వయస్సు గల సుధీర్ అనే యువకుడు కార్డిక్ షాక్ తో చేరాడు.అతనికి బీపి, పల్స్ పడిపోయాయి. ఏమర్జెన్స్ ట్రీట్మెంట్ ప్రారంభించి ,లైఫ్ సేవ్ చేయగలిగామని అందించినట్లు క్రిటికల్ కేర్ డా.సుధాకర్ తెలిపారు.డో బిటమైన్, అడ్రినలిన్ మందులను క్రమం తప్పకుండా ఇస్తూ,వెంటిలేటర్ సహాయంతో రికవరీ చేసామని వివరించారు.10రోజుల తర్వాత శస్త్ర చికిత్స లేకుండా,కేవలం మందులతోనే నయం చేయగలిగామని తెలిపారు.తమ వద్ద 24 గంటల ఎమర్జెన్సీ, ట్రామా, అండ్ గైనకాలజీ సేవలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో వైద్యులు, ఆర్తో అండ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డా.పవన్, గైనకాలజిస్ట్ డా.శ్రీతేజ, డెంటల్ డా.అనిత, నిర్వాహకులు ఉప్పలపాటి సాయిచౌదరి, పేషంట్ సుధీర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## నేడు అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రాక

**కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల ఏప్రిల్ 16 న అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రానుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ పద్దుల కమిటీ ఛైర్మన్ జోగేశ్వర రావు తో పాటు 11 మంది సభ్యులతో కూడిన పద్దుల కమిటీ ఏప్రిల్ 15న విజయవాడ నుండి రాత్రి బయలుదేరి 16వ తేది ఉదయం 5.15 గంటలకు తిరుపతి పద్మావతి అతిథి గృహం చేరుకుని అనంతరం 11.00 గంటలకు రోడ్డు మార్గాన బయల్దేరి చిత్తూరు జిల్లా సమీక్ష ముగించుకుని, సాయంత్రం 5.30 గం.లకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు తిరుమల చేరుకొని రాత్రి బస చేసి 17వ తేది ఉదయం శ్రీ వారి దర్శనం చేసుకుని, 10.00 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని 11.30గంటలకు పద్మావతి అతిథి గృహం నందు టి.టి.డి ఈ.ఓ ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సాయంత్రం 5.15 గంటలకు రైలు మార్గం ద్వారా విజయవాడ తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి

**ఓజిలి, మేజర్ న్యూస్:** గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆర్. సుజనా తెలిపారు. ఓజిలి మండల లోని కురుగొండ గ్రామంలోని గిరిజన కాలనీలో పోషణ పక్వాడ కార్యక్రమం మంగళవారం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆర్ సుజనా. పాల్గొన్నారు. చిరుధాన్యాల గురించి వాటినుండి అందే పోషణ గురించి గర్భిణీ మహిళలకు, యుక్త వయస్సు మహిళలకు బాలికలకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి పరిధిలో గల మహిళలకు చిరుధాన్యాల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు తృణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలని కోరారుఈనెల 8వ తేదీ నుంచి 22 తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యురాలు మంజుల, మహిళ సంరక్షణ అధికారి భారతి, అంగన్వాడి కార్యకర్తలు సుహాసిని, అనూష, రాజేశ్వరి, తల్లులు పాల్గొన్నారు.



## నవీన్ కుమార్ రెడ్డి కుటుంబానికి ఎంపీ పరామర్శ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి పరామర్శించారు. ఇటీవల బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి మాతృమూర్తి శారదమ్మ చెందిన విషయం తెలిసిందే. పార్లమెంటు సమావేశాలు ఉన్నందున శుభస్వీకరణ కార్యక్రమానికి రాలేకపోయానని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం నవీన్ కుమార్ రెడ్డి ఇంటికి ఎంపీ గురుమూర్తి చేరుకుని వారి మాతృమూర్తి శారదమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. నవీన్ కుమార్ రెడ్డి, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ గురుమూర్తి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించండి :ఏడిఏ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ఏడిఏ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి గ్రామంలో శ్రీకాళహస్తి డివిజన్, తొట్టంబేడు ఎఫ్పిఒ అధ్వర్యంలో ఇండి-గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎఫ్పిఒ సభ్యులైన 25మంది రైతులు పాల్గొన్నారు. రైతుల పొలాలను ఏపి.ఎస్.ఒ.పి.సి.ఏ జిల్లా ఏవాల్యుయేటర్ కె.మునిశేఖర్, శ్రీకాళహస్తి ఏడిఏ రమేష్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి జి.సుధాకర్ రెడ్డిలు సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. రైతులకు మెరుగైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అధిక రసాయనికఎరువుల వినియోగం తగ్గించి విత్తన ధ్రువీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదనంగా, రైతులు నుంచి విత్తన నమూనాలు సేకరించి వాటిని పురుగు మందుల అవశేషాల కోసం బెంగుళూరు ల్యాబ్‌కు పంపారు. వ్యవసాయ రంగంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ టీఏ సూర్యప్రకాష్, వీఏఎలు పవన్,పావని, కిరణ్మయి, సి మహేష్,కె రేవతి పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మంగళవారం ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తన సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు కొత్త ఇండ్లు తూర్పు మగసాల హెడ్ పోస్ట్ ఆఫీస్ మీదుగా ర్యాలీ నిర్వహించి పుర ప్రజలకు షాపులకు కరపత్రాలు పంచి అక్కడనుండి న్యూ ఎంఆర్ఓ ఆఫీస్ సర్కిల్ నందు అగ్ని ప్రమాదాలపై మంటలు ఆర్పే పద్ధతులపై పుర ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



## వైభవంగా ముత్యాలమ్మ జాతర ప్రారంభం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయం ముత్యాలమ్మ జాతర మంగళవారం నుండి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మొదటి రోజు భాగంగా మధ్యాహ్నం ముత్యాలమ్మ అమ్మ వారికి విశేషపూజలు నిర్వహించిన అనంతరం మైలముగ్గు వేసి యాదవ రాజుల కల్యాణం, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కస్తూరి, అనుబంధఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## పనిదినాలు వేతనం పెంపు సిఫార్సు అభినందనీయం

**గూడూరు మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకంలో కూలీల పని దినాలు దినసరి కూలీ పెంచాలని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేయడం అభినందనీయం అని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005 చట్టం వచ్చిన దగ్గర నుంచి మార్పులు చేయలేదన్నారు. ఎట్టకేలకు తమ పోరాట ఫలితం చట్టం అమలు తీరు పై పార్లమెంటరీ కమిటీ వేశారన్నారు, పార్లమెంటరీ కమిటీ సిఫార్సుల మేరకు వివిధ రాష్ట్రాల్లో వేతనాలలో ఉన్న వ్యత్యాసాలను గమనించి కనీస వేతనం రూ.400 ఉండాలని, ప్రతి కుటుంబానికి కనీసం 150 రోజులు పని దినాలు ఉండాలని పార్లమెంటరీ కమిటీ సిఫార్సు చేయడం హర్షణీయం అని తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గూడూరు నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాసా మూర్తి పాల్గొన్నారు.



## రైతులకు టీడీపీ ఎప్పుడూ వెన్నంటి ఉంటుంది : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రైతుకు అన్నింటా వెన్నుదన్నుగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న సమయంలో రాయతీపై వ్యక్తిగతంగా యంత్ర పనిముట్ల ఇవ్వడం జరిగిందని తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత యంత్ర పనిముట్ల పంపిణీ చేస్తున్నామంటే గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. గత ప్రభుత్వం అన్ని విధాల రైతుల నడ్డి విరిచిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో కొందరు నాయకులు లబ్ది పొందేందుకు పథకం రూపొందిస్తే తమ ప్రభుత్వం ప్రతి రైతు ఏదో రకంగా రాయతీపై పనిముట్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. యాంత్రీకరణలో బాగంగా రైతులకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 103 మందికి వివిధ రకాల యంత్ర పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు, స్ప్రేయర్లు, కల్టివేటర్లు, వంటి పరికరాలు దాదాపు రూ.17.68లక్షలు విలువైన పరికరాలు అందించినట్లు తెలిపారు. రైతులు యాంత్రీకరణతోపాటు గిట్టుబాట



కల్పించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, వ్యవసాయశాఖ ఏడి నాయక్, ఏఓలు భవాని, చెంచురెడ్డి, వ్యవసాయ శాఖ సహాయకులు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, పార్టీ మండలఅధ్యక్షులు వెంకటేశ్వరాజు, మధురెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, కిషోర్‌నాయుడు, విజయశేఖర్‌రెడ్డి, దోసకాయల కృష్ణమూర్తి, మేకల కుమార్, మట్టం శ్రావణి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజీఎం కాలేజ్ విద్యార్థులకు సన్మానం - ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో



శ్రీకాళహస్తి ఎంజీఎం కాలేజ్ విద్యార్థిలు ఏ.భావన మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 467/470 గాను స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో కె.జ్యోతి కుమార్ హాసిని ప్రియ 434/440 స్టేట్ 4వ ర్యాంక్ సాధించింది. అలాగే సీఈసి విభాగంలో జి.కిషోర్ 490/500 స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంజీఎం కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు శ్రీకాళహస్తి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు విద్యా అవగాహన గురించి తెలుస్తుందని తద్వారా పిల్లలను చదివించడంలో పరిజ్ఞానం పెరుగుతుందని తెలియజేశారు. ఏ భావన ఎంపీసీ మొదటి సంవత్సరం ఎంపీసీ 467/470 గాను స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన ఎంజీఎం కాలేజీ విద్యార్థి స్వగ్రామం ఊరందూర్ కావడం గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎంజీఎం కాలేజీ ప్రిన్సిపల్ వి.ఎస్. రత్నం ఎంజీఎం కాలేజీ ఏవో మహాదేవన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో ఎన్‌బికెఆర్ఐఎస్‌టి విద్యార్థులు సత్తా

**కోట, మేజర్‌న్యూస్:** మండలం విద్యానగర్‌లోని ఎన్.బి.కే.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ నెల 11 నుండి 14వ తేది వరకు కే.ఎస్.ఆర్.ఎం. ఇంజనీరింగ్ కళాశాల, కడప వారు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిపే కే.ఎస్.ఎన్.ఆర్. ట్రోఫీ క్రీడా పోటీలలో పాల్గొని బాస్కెట్ బాల్ బి.బిందు మాధవ రాజు సిహెచ్. విష్ణువర్ధన్ రెడ్డి,వి.వి. వెంకట శివసాయి శ్రీకర్ రెడ్డి, ఎం. బాలయ్య, పి. సూర్య ప్రకాష్, సి.నాగ నిశాంత్, ఆదిత్య శర్మ, ఆర్.సుకేష్ రెడ్డి, సిహెచ్. వెంకట హవీష్ పి.హర్షవర్ధన్, కబడ్డీ వై.చైతన్య, జి.రేవంత్, కే.హేమసుధర్శన్ రెడ్డి, పి.కళ్యాణ్, పి.మనికంట, వి.వెంకట రాహుల్ రెడ్డి, కే.మునిబాబు, ఆర్. విష్ణువర్ధన్, ఎ.రంగ రోహిత్ రెడ్డి, టి.బాలాజీ, పి.పవన్ కుమార్, పి.సుమంత్ కుమార్,బాల్ బాడ్మింటన్ బి.మనోహర రెడ్డి , బి.మోహిందర్,ఆర్. తేజేష్ రాజు, డి.శ్రీనాద్, ఎస్.హేమంత్ కుమార్ రెడ్డి రెడ్డి, కే.ఇంద్ర జట్లకు ప్రధమ బహుమతి, చెస్ ఎస్.సుభదీప్ నందు ద్వితీయ స్థానం బహుమతులు గెలిచారు అని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వి. మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ క్రీడాకారులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



## కరుణాకర్ రెడ్డి అసత్యపు ప్రచారాలకు స్వస్తి పలుకు

**మూగజీవాల ఆహారంలోనూ కమిషన్లు తిన్న ఘనత వైసిపిదే**
**రాష్ట్ర యాదవ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నరసింహ యాదవ్**




**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టపాలు చేసేందుకు మాజీ టీటీడీ చైర్మన్, భూమన కరుణాకర్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తూ వ్యవహరిస్తున్నారని ఇకనైనా నీ వ్యవహార శైలి మానుకోవాలని లేని పక్షంలో భగవంతుడు తన నిఘానేత్రంతో తగిన గుణపాఠం నేర్పుతారని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ హెచ్చరించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందువులు పూజించే పవిత్రమైన గోమాతపై అసత్యపు ప్రచారాలు చేయడం తగదన్నారు. గత ఐదేళ్లలో సుబ్బారెడ్డి ధర్మారెడ్డి చైర్మన్గా ఉన్నప్పుడు హరినాద్ రెడ్డిని పరిరక్షణ అధికారిగా నియమించుకొని కోట్లాది రూపాయలు కుంభకోణం చేశారని ఆరోపించారు. పలమనేరు లోను తిరుపతి టీటీడీ ఎస్వీ గోశాలలను అనేక కుంభకోణాలు జరిగాయన్నారు. మూగజీవాలు తినే ఆహారంలో కూడా కమిషన్లు తీసుకున్న ఘనత మీదేనన్నారు. ఎన్డీఏ కూటమి అధికారుల్లోకి వచ్చి ఆరు నెలలు కాలంలోనే టీటీడీ కూటమి పైన లేనిపోని విమర్శలు చేయడం తగదన్నారు. మీ హయంలో ఎస్వీ గోశాలలో దానా కుంభకోణం నాణ్యతలేని మందులు సరఫరా చేసి గోవుల మరణాలకు కారణమయ్యారని తెలిపారు. ప్రతి విషయాన్ని రాజకీయలబ్ది కోసం వాడుకోవడం తగదన్నారు. ప్రస్తుత టిడిపి పాలన, కూటమి ప్రభుత్వ పాలన రాజ్యాంగబద్ధంగా లేదని రెడ్‌బుక్ ప్రకారం జరుగుతుందని విమర్శించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టిటిడిలో జరుగుతున్న విషయాలపై పదేపదే అసత్యపు ఆరోపణలు చేస్తూ కోట్లాది శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారన్నారు. నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ మాట్లాడుతూ కరుణాకర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. మీడియా సమావేశంలో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తనకు టిటిడిలో రెండువేల మంది శ్రేయోభిలాషులు నిఘానేత్రాలు ఉన్నాయని చెప్పడంపై టిటిడి ఉద్యోగులలో ఏ ఒక్కరు స్పందించకపోవడం విస్మయం కలిగిస్తుందన్నారు. కొండపైన చైర్మన్ ఈఓ, అడిషనల్ ఈఓ మిగిలిన విషయాలన్నీ ఎప్పటికప్పుడు తనకు సమాచారం అందిస్తున్నారని కరుణాకర్ రెడ్డి చెప్పడం విస్మయం కలిగిస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, సుబ్బు యాదవ్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వెట్టిచాకిరీ నుండి విముక్తికి చర్యలు చేపట్టండి : చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**- నిర్బంధ వెట్టిచాకిరీ కూలీలను గుర్తించడంలో డివిజన్ స్థాయిలో తహశీల్దార్లకు అవగాహన పెంచండి**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో నిర్బంధ వెట్టిచాకిరీకి బలౌతున్న కూలీలకు విముక్తి కలిగించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నిర్బంధ వెట్టిచాకిరీ కూలీ విధానం నిర్మూలన పై జేసి జి. విద్యాధరితో కలసి సంబంధిత అధికారులు, రోప్స్ స్వచ్చంధ సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూలి నిర్బంధ వెట్టిచాకిరీ విధానం పౌల్ట్రీ, పరిశ్రమలు, ఇటుకల తయారీ ప్రాంతాలలో చాలా వరకు అమలవుతున్నదని, దీని కారణంగా ఆర్థిక, శ్రమ దోపిడితో ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అటువంటి వారిని గుర్తించడానికి ఆర్డిఓ లు డివిజన్ స్థాయిలో తహశీల్దార్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 1976 నిర్బంధ కూలీ విధానం నివారణ చట్టంను పక్కాగా అమలు చేయాలని సూచించారు. కార్మిక శాఖ, డిఆర్డిఏ, డ్వామా, జెడ్పి సిఈఓ, తదితర అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళిన తరుణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి నిర్బంధ కూలీలని గుర్తించాలన్నారు. నిర్బంధ కూలీలకు పునరావాసం కలిగించిన అనంతరం వారు గతంలో చేసిన పనులకు సంబంధించి బాండెడ్ లేబర్ రిలీఫ్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఉపాధి కల్పించి వారి అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. బాండెడ్ లేబర్ సమస్యలు వారిని గుర్తించే విధానాలు, వారు ఎదుర్కొంటున్న పరిస్థితులు, వారి రక్షణ, సంబంధిత అంశాల పై విపులంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెట్టిచాకిరీ, మానవ అక్రమ రవాణా ఒక నేరం అంశాలకు సంబంధించి గోడ పత్రికలు, కర పత్రాలను జిల్లా కలెక్టర్ జే సి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఓంకార్, డిపిఓ సుధాకర్ రావ్, డి ఎం అండ్ హెచ్ ఓ డా. సుధారాణి, నెహ్రూ యువజన కేంద్రం కొ ఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, రోప్స్ సంస్థ ఛైర్మన్ ధనశేఖర్, ప్రోగ్రామ్ హెడ్ శాం జెబాదురై, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పర్యటన నిమిత్తం
# నేడు అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రాక

**: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల ఏప్రిల్ 16 న అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రానుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ పద్దుల కమిటీ ఛైర్మన్ జోగేశ్వర రావుతో పాటు 11 మంది సభ్యులతో కూడిన పద్దుల కమిటీ ఏప్రిల్ 15 న విజయవాడ నుండి రాత్రి బయలుదేరి 16 వ తేది ఉదయం 5.15 గంటలకు తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకుని అనంతరం 11.00 గంటలకు రోడ్డు మార్గాన బయల్దేరి చిత్తూరు జిల్లా సమీక్ష ముగించుకుని, సాయంత్రం 5.30 గం.లకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు తిరుమల చేరుకొని రాత్రి బస చేసి 17వ తేది ఉదయం శ్రీ వారి దర్శనం చేసుకుని, 10.00 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని 11.30గంటలకు పద్మావతి అతిథి గృహం నందు టి.టి.డి ఈ.ఓ ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సాయంత్రం 5.15 గంటలకు రైలు మార్గం ద్వారా విజయవాడ తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఉద్దేశం

**- భయపడకండి అధికారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భరోసా**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని యంకెటి కళ్యాణమండపం నందు ఏడు మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలు, పశువైద్యాధికారలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గోకులం షెడ్డు,సబ్సిడీ లోన్స్ వంటి అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత మీపైనే ఉంది ప్రజలకు సేవ చేయడమే ప్రధాన ఉద్దేశం ప్రతి అధికారి ప్రజల నుంచే వచ్చే సమస్యలను పరిష్కార దశంగా అడుగులు వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల అధికారులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిద్దాం

**- కమిషనర్ ఎన్ మౌర్య**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ గుడిలో జాతరకు చేయాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, అన్ని విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. గతంలో ఏర్పాట్లు, ప్రస్తుతం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర వైశిష్ట్యానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని, వాహనాలు పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తాతయ్య గుంట గంగమ్మ గుడి ఈఓ జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.





# పారదర్శకమైన ఓటరు జాబితాకు చర్యలు

**- డిఆర్ఓ మోహన్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్** :పారదర్శకమైన ఓటరు జాబితా తయారీకి అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నదని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని డి ఆర్ ఓ సమావేశ మందిరంలో జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో డి ఆర్ ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ



పారదర్శక ఓటర్ల జాబితా తయారీకి ఈఆర్ఓలు, ఏఆర్ఓలు, బిఎల్ఓలు చర్యలు చేపడుతున్నారని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల సలహాలు, సూచనలను పరిగణ లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతున్నదని, మరణించిన వారి ఓటును కుటుంబ సభ్యులకు నోటిస్ అందించి తొలగిస్తున్నామన్నారు. ఒక ఓటరు రెండు నియోజకవర్గాలలో ఓటు హక్కు కలిగి ఉన్నట్లు గుర్తించినట్లైతే బిఎల్ఓల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ చర్యలు చేపడుతున్నామన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా 6,665 ఓటర్లను తొలగించడం జరిగిందని, ఇందులో 642 మంది ఓటర్లు మరణించారని, 5,588 మంది ఓటర్లు వలస వెళ్ళారని, 435 మంది ఓటర్లు పునరావృతం అయినట్లు గుర్తించామని తెలిపారు. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైనటి టిడిపి ప్రతినిధి వి.సురేంద్ర కుమార్, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, వైఎస్ఆర్ సిపి ఎన్. ఉదయ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి బాల సుబ్రహ్మణ్యం, సిపిఎం ప్రతినిధి వి గంగరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ పరదేశి ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ వాసుదేవన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సోకియా సాఫ్ట్వేర్ యాప్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి 75వ జన్మదినం పురస్కరించుకొని సోకియా సాఫ్ట్వేర్ యాప్ ను లాంచ్ చేసిన శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలీ వాళ్ళ తనయుడు షేక్ తహర్అలీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకిర్ అలీ మాట్లాడుతూ మా గురువర్యులు మా గోపాల్ అన్న పుట్టినరోజు నాడు ఈ యాప్ ను ఆవిష్కరించడం నాకు చాలా సంతోషంగా ఉందని కొనియాడారు. తహర్ అలీ మాట్లాడుతూ ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు సోకియా యాప్ మనకు డైరెక్షన్, డాన్స్, యాక్టింగ్, ఎడిటింగ్ ఇలాంటి ఎన్నో టాలెంట్స్ ఉండి ఛాన్స్ ల కోసం ఇక సినీ ఇండస్ట్రీ చుట్టూ తిరగక్కర్లేదు మీ మనీ టైం వేస్ట్ చేసుకోనక్కర్లేదు మీకు టాలెంట్ ఉంటే అవకాశం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది సోకియా అప్లో రిజిస్టర్ చేసుకుంటే మీ టాలెంట్‌కు తగ్గ ఛాన్స్ తప్పక వస్తుంది సోకియా ఆప్‌లో సీని ఇండస్ట్రీకి సంబంధించిన 24 క్రాఫ్ట్ లు అందుబాటులో ఉన్నాయి అన్నారు.



### పిచ్చాటూరు వాసులకు తీపి కబురు...

# పునఃప్రారంభం కాబోతున్న పిచ్చాటూరు -పెన్నాలూరు పేట బస్సు

- ఈ నెల 20న సత్యవేడు నుండి మరో రెండు బస్సు సర్వీసులు ప్రారంభం
- త్వరలో సత్యవేడు నుండి విజయవాడ కు బస్సు సర్వీసు
- పిచ్చాటూరు, నాగలాపురం బస్టాండులలో సిమెంటు కాంక్రీట్
- ఎమ్మెల్యే ఆదిమూలం కోరిక మేరకు

ఆర్టీసీ రీజనల్ మేనేజర్ నరసింహులు ప్రకటన

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గతవారం ఇచ్చిన విజ్ఞప్తి మేరకు పిచ్చాటూరు – పెనాలూరు పేట బస్సు పునః ప్రారంబానికి ఆర్టీసీ తిరుపతి రీజినల్ మేనేజర్ నరసింహులు, సత్య వేడు డిపో మేనేజర్ వెంకటరమణతో కలిసి మంగళవారం సర్వే చేశారు. ఈ క్రమంలో పిచ్చాటూరు లో అధికారుల సమీక్షలు ఉన్న ఎమ్మెల్యే ఆదిమూలంను రీజినల్ మేనేజర్ నరసింహులు, సత్యవేడు డిపో మేనేజర్ వెంకటరమణలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, స్థానిక నాయకులతో కలిసి గజ మాలతో రీజనల్ మేనేజర్‌ను, డిపో మేనేజర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ గతంలో ఇచ్చిన వినతులతో పాటు సత్యవేడు నుండి విజయవాడకు, రాత్రి 8 గంటలకు సత్యవేడు నుండి తిరుమలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రీజినల్ మేనేజర్ ను కోరారు. అలాగే పిచ్చాటూరు, నాగలాపురం లలో ఉన్న ఆర్టీసీ బస్టాండులను సర్వే చేసి బస్టాండు ఆవరణలో సిమెంటు కాంక్రీట్ వేయాలని ఎమ్మెల్యే విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రీజినల్ మేనేజర్ నరసింహులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి కోరిక మేరకు సత్యవేడు నుండి విజయవాడ కు నూతన బస్సు సర్వీసు ను త్వరలో ప్రారంభిస్తామని, ఇందుకోసం కొత్త బస్సును రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని, ప్రక్రియ పూర్తి అయిన వెంటనే విజయవాడ సర్వీసును ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే పిచ్చాటూరు, నాగలాపురం ఆర్టీసీ బస్టాండులను సర్వే చేయడంతో పాటు సిమెంటు కాంక్రీట్ వేయడానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు ఈ నెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని రాత్రి 8 గంటలకు సత్యవేడు నుండి తిరుమలకు బస్సు సర్వీసును ప్రారంభిస్తామని, అలాగే సత్యవేడు నుండి వయా సంత వేలూరు మీదుగా సూళ్ళూరు పేటకు బస్సును ప్రారంభిస్తామని, ఇదే బస్సు ను లాస్ట్ ట్రిప్పు సత్యవేడు నుండి శ్రీ కాళహస్తికి నడపనున్నట్లు ఆర్ఎం వివరించారు. అనంతరం పిచ్చాటూరు – పెనాలూరు పేట బస్సు సర్వీసు నడపడానికి తమిళనాడు పర్మిట్ తీసుకునే ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని తెలిపిన ఆర్ఎం. పెనాలూరు పేట రూట్ పరిశీలనకు అధికారుల బృందం బయలుదేరి వెళ్లింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు జయచంద్ర నాయుడు, వాసు రెడ్డి, భక్తా రెడ్డి, బి.ఎం.దొరై వేలు, రవి, మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

### - అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ డివి రమణయ్య

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని నాయుడుపేట అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ డివి రమణయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మంగళవారం నాయుడుపేట పట్టణంలోని బస్టాండు రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో నాయుడుపేట అగ్నిమాపక కేంద్రం ఇంచార్జ్ డివి రమణయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్యాస్ సిలిండర్లు లీకై అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను డెమో ద్వారా చేసి వివరించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా అగ్నిప్రమాదాలు నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట అగ్నిమాపక కేంద్రం లీడింగ్ ఫైర్ మాన్ అమరావతి చంద్రబాబు, ఫైర్ మెన్ లు ఏ. సందీప్, ఎం.నాగరాజు, కే పోలయ్య, హెచ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన వైకాపా సర్పంచ్ సాయిరాం

### - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండలం చలమాను చేను గ్రామానికి చెందిన పారిచర్ల సర్పంచ్ సాయిరాం తన అనుచరులతో కలిసి వైకాపా పార్టీని వీడి భారతీయ జనతా పార్టీ ( బిజెపి) లో చేరారు. మంగళవారం వైసీపీ సర్పంచ్ పారిచర్ల సాయి రామ్ 50 మంది గ్రామస్థులతో భారతీయ జనతా పార్టీ లో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బిల్లు పవన్ కుమార్, మాజీ అధ్యక్షులు ఏ వరప్రసాద్, సీనియర్ నాయకులు కె రవీందర్ రాజు, కె శేషయ్య పాల్గొన్నారు.



# ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### - బార్బర్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మంజూరు చేయాలి...
### - నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి...
### - బీసీ సంక్షేమ శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నాయీ బ్రాహ్మణుల కులదైవమైన ధన్వంతరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం కలసి విన్నవించారు. మంగళవారం అమరావతిలో మంత్రి సవితను రుద్రకోటి సదాశివం కలసి నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకుంటున్న బార్బర్ షాప్ లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీవోను వెంటనే అమలు చేయాలని, ఆ దిశగా వెంటనే చొరవ చూపాలన్నారు. అలాగే అన్ని జిల్లాల్లో నాయి బ్రాహ్మణులు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కావలసిన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. నాయీ బ్రాహ్మణుల కుల దైవమైన ధన్వంతరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, గతంలో ప్రభుత్వం జారీచేసిన 13, 14 జీవోల ప్రకారం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ గదులను నాయీ బ్రాహ్మణులకు కేటాయించాలన్నారు. జీవో నెంబర్ 26 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో బార్బర్ పోస్టులను పోలీస్ శాఖలో బ్యాండ్ పార్టీ విభాగంలో అర్హులైన నాయీ బ్రాహ్మణులకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు పైబడిన నాయీ బ్రాహ్మణులకు నెలకు 5000 రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని ఇల్లులేని నిరుపేద నాయీ బ్రాహ్మణులకు ఇంటి స్థలం కేటాయించాలని మంత్రిని కోరామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత హామీ ఇచ్చినట్లు రుద్రకోటి సదాశివం మీడియాకు వెల్లడించారు. అంతకుముందు మంత్రి సవితను శాలువతో ఘనంగా సత్కరించి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.



# నేడు ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ : ఎమ్మెల్యే గురుజాల



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలోని లక్ష్మీ నగర్ కాలనీలో చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఇందులో భాగంగా "ప్రజా ఫిర్యాదుల స్వీకరణ" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు.

# గంగమ్మ దేవాలయాన్ని పసుపు నీళ్లతో శుద్ధి

**పలమనేరు మేజర్‌న్యూస్:** అత్యంత ప్రసిద్ధిగాంచిన తిరుపతి గంగమ్మ ఆలయంలో మంగళవారం గుడి లో ఉన్న దేవుళ్ళు అన్ని పసుపు నీళ్లతో గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ ఆధ్వర్యంలో శుద్ధి చేయడం జరిగింది. ఆలయాన్ని మొత్తం నీటితో శుభ్రం చేశారు. ఆలయం ముందర ఒక నీటి ట్యాంకర్ తో ఆలయం మొత్తం నీళ్లతో కడిగి శుభ్రం చేశారు. ఈనెల 30వ తేదీ చాటు దృష్ట్యా శుభ్రం చేశారు. సోమవారం ఉదయం పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్ అమర్నాథరెడ్డి గంగమ్మ ఉత్సవ కమిటీని నియమించడం జరిగింది. అనంతరం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, టిడిపి పట్టణ అధ్యక్షులు కుట్టి, చిన్ని, ఈశ్వర్, లోకేష్, జన, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వంటనూనె మంటలను ఆర్పడానికి అగ్నిమాపక యంత్రాన్ని ఉపయోగించాలి

**– అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్నిమాపక ప్రధాన అధికారి రాజయ్య**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వంటనూనె మంటలను ఆర్పడానికి తడి రసాయన అగ్నిమాపక యంత్రాన్ని ఉపయోగించాలని తిరుపతి జిల్లా సత్యవేడు అగ్నిమాపక కేంద్ర ప్రధాన అధికారి రాజయ్య చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోనే శ్రీకాళహస్తి బస్టాప్,రిలయన్స్ మార్ట్ ప్రాంతాల వద్ద ఆయిల్ ఫైర్స్, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక ప్రధాన అధికారి రాజయ్య మాట్లాడుతూ నూనె,గ్రీజు వంటి మండే ద్రవాలు మంటలు పట్టడం ఆయిల్ ఫైర్స్‌గా పేర్కొనవచ్చునన్నారు. చిన్న గ్రీజు మంట సంభవించినప్పుడు దానిని ఆర్పడానికి పాన్‌ను ఫైర్ బ్లాంకెట్‌తో కప్పాలన్నారు. అగ్ని ప్రమాదాల వల్ల కలిగే అత్యవసర పరిస్థితులను నివారించడానికి వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి అగ్ని భద్రతా తీసుకోవాలని ఆయన సూచించారు. తదనంతరం ఆయిల్ ఫైర్స్ నివారణపై అగ్నిమాపక సిబ్బంది తడి రసాయన ప్రయోగాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్యాకింగ్ ప్రభావం అంశంపై అవగాహనసదస్సు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఔషధ నాణ్యత స్థిరత్వం, భద్రతను కాపాడటంలో ఫార్మా న్యూటికల్ప్యాకేజింగ్ చాలా ముఖ్యమైనదని ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్ నందమూరు పేర్కొన్నారు. మంగళవారం ఫ్యాన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో ప్యాకేజింగ్ ప్రభావం అనే అంశంపై జాతీయ వర్క్షాపను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నటరాజ్ నందమూరు మాట్లాడుతూ ప్యాకేజింగ్ ఔషధం యొక్క భౌతిక, రసాయన లక్షణాలకు అనుగుణంగా ఉండాలని తద్వారా ఔషధభౌతిక నాణ్యతను పెంపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు , బోధనా సిబ్బంది , విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలను సందర్శిస్తున్న డిఎస్పి ప్రభాకర్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రామాలను డీఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్సై లోకేష్ తమ సిబ్బందితో కలిసి మంగళవారం పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు కంటేపల్లి కృష్ణాపురం గ్రామములో సందర్శించమన్నారు. గ్రామస్తులు భూ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామాల్లో కొట్టుకోకుండా రెవిన్యూ డిపార్ట్మెంట్ దృష్టికి పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

## రూరల్ సీఐకు పుట్టినరోజు శుభాకాంక్షలు



కుప్పం, మేజర్ న్యూస్:
కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు సామాజిక మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాములు సిఐని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్వరలో గాండ్ల కమ్యూనిటీ భవన నిర్మాణం



**కుప్పం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గాండ్లకమ్యూనిటీ స్థలంలో త్వరితగతిన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం నాడు పట్టణంలోని గాండ్ల కమ్యూనిటీ భవనాన్ని ఆయన మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు గాండ్ల కులస్తులతో కలిసి పర్యవేక్షించారు. కమ్యూనిటీ భవన స్థలాన్ని పరిశీలించిన నాయకులు మాట్లాడుతూ గాండ్ల కుల సభ్యుల వినతి మేరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఆయన సహకారంతో త్వరితగతిన కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

# మాజీ సీఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**– నాయుడుపేట పట్టణ, మండల అధ్యక్షులు**
**– కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదవ్**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** జగన్మోహన్రెడ్డి కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి, మాజీ మంత్రులు విడదల రజనీ, ఆర్కే రోజాలపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని నాయుడుపేట పట్టణ, మండల అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో వైసీపీ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ నాగిరెడ్డి లక్ష్మీప్రసన్నకుమార్రెడ్డి నాయుడుపేట అర్బన్ సీఐ బాబికి ఫిర్యాదు చేశారు. మంగళవారం నాయుడుపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ బాబిని పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ ఐటీడీపీ ద్వారా చేస్తున్న పోస్టులపై చట్టాన్ని గౌరవిస్తూ అధినేత జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ కాళహస్తి భావన్, కౌన్సిలర్లు దారా రవి, నాగార్జున, అశోక్కుమార్, షబ్బీర్, నాయకులు పేట చంద్రారెడ్డి, ఈదా రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొత్త ప్రైవేట్ హోమియోపతి కళాశాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఆయుష్ వైద్య విధానాలను ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌డిఎ ప్రభుత్వాలు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాకు కొత్త ప్రైవేట్ హోమియోపతి కళాశాల మంజూరయ్యింది. ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు హోమియోపతి కళాశాలలు మాత్రమే ఉన్నాయి. పూతలపట్టు మండలం ముత్తిరేవుల గ్రామంలో శ్రీనివాస ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా హోమియోపతి కళాశాల ఏర్పాటుకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. వెంకటేశ్వర హోమియోపతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ పేరుతో కొత్త ప్రైవేట్ కళాశాలలో ప్రతి సంవత్సరం 100 మంది విద్యార్థులను చేర్చుకుంటారు. సొసైటీలో ఇప్పటికే 50 పడకల ఆసుపత్రి ఉంది. అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు ఇతర సౌకర్యాల లభ్యతను సవివరంగా పరిశీలించిన తర్వాత మంత్రి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7 హోమియోపతి కళాశాలలున్నాయి. ఐదున్నరేళ్ల బిహెచ్ ఎంఎస్ కోర్సులలో ఏడాదికి 500 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు జాయిన్ అవుతున్నారు. వీటిలో గుడివాడ, రాజమండ్రి, కడపలోని 3 ప్రభుత్వ హోమియోపతి కళాశాలల్లో ఏడాదికి 120 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. ప్రస్తుతం గుంతకల్లు, తిరుపతి, తాడేపల్లిగూడెం, విజయనగరంలో ఉన్న నాలుగు ప్రైవేట్ హోమియోపతి మెడికల్ కాలేజీలు యూజీ ప్రోగ్రామ్‌లో ఏడాదికి 400 మంది విద్యార్థులను చేర్చుకుంటున్నాయి. ప్రస్తుతమున్న ప్రతి హోమియోపతి కళాశాలలో రోజూ దాదాపు 250 మంది రోగులు అవుట్ పేషెంట్ సేవల్ని, 15 మంది రోగులు ఇన్ పేషెంట్ సేవల్ని పొందుతున్నారు.

# అంబేద్కర్ జయంతి మహిళ (డ్వాక్రా) దినోత్సవంగా తలపించింది

**– నేషనల్ దళిత ఫోరమ్ అధ్యక్షులు ఆనగల్లు మునిరత్నం**



**పూతలపట్టు, మేజర్ న్యూస్:** సుమారు 40 సంవత్సరాలుగా దళిత నాయకులు వ్యయ ప్రయాసలకు ఓర్చి రాజకీయాలకు అతీతంగా కులమత బేధాభిప్రాయాలు లేకుండా పూతలపట్టు మండల స్థాయిలో సుమారు 3,000 మందితో అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది దళిత యువకులు, మహిళలు, వృద్ధులు సొంత ఖర్చులతో ట్రాక్టర్,ఆటో,ద్విచక్ర వాహనాలతో స్వచ్ఛందంగా అంబేద్కర్‌కు నివాళులు అర్పించే నిమిత్తం జయంతోత్సవాలలో పాల్గొనేవారు. అలాగే కొన్ని గ్రామాలు వారు ఉచితంగా భోజనాలు, చల్లని పానీయాలు, నీరు సమకూర్చారు. దళిత కళాకారుల బృందం అయినా మహిళలు కోలాటం, యువకులు డ్రమ్స్, జింగిర మేళాలు, డప్పులతో అంబేద్కర్ చిత్రపటమును పుష్పాలంకరణతో రథయాత్రగా పూతలపట్టు పురవీధులలో ఊరేగింపుగా ఉత్సాహంగా పాల్గొనేవారు దళితులకు నిజమైన పండుగ వాతావరణం కనిపించేది.. ఈ నేపథ్యంలో ప్రముఖ రాజకీయ పార్టీలకు సంబంధించిన అతిరథులు,మహారథులు హాజరై సంఘీభావం తెలిపేవారు.. గతంలో అంబేద్కర్ జయంతోత్సవాలు నిర్వహించిన సీనియర్ దళిత నాయకులని నిర్వాహకులు గుర్తించకపోవడం శోషనీయం.. ఒంటెద్దు పోకడతో అధికార దుర్వినియోగం చేశారు.. అంబేద్కర్ జయంతోత్సవంను ఏకపక్ష ధోరణితో రాజకీయం చేయడం తగదన్నారు ఆనగల్లు మునిరత్నం.

# బ్యాంకు రెడ్డప్ప సేవలకు దక్కిన అరుదైన గౌరవం

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగులు యూనియన్ సహకార బ్యాంకు ఉద్యోగుల ట్రేడ్ ఉద్యమ ము కొన్ని జ్ఞాపకాలు గుర్తు చేసుకోవటం 60వ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ విజయవాడ లో రెండు రోజులు ఘనంగా జరగడం జరిగింది. ఈ సమావేశం సంఘ వ్యవస్థాపకులు కామ్రేడ్ సిహెచ్ మాధవరావు సెలబ్రేషన్ ఆహ్వాన కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాజీ ఆప్కాబ్ చైర్మన్ టీడీ జనార్ధన్, ఝాన్సీ రాణి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ వైస్ చైర్మన్, ఏఐటిసి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వెలుగురి రాధాకృష్ణమూర్తి సంఘ చైర్మన్ తోటరామారావు ముఖ్య అతిథులుగా ఏ ఐ బి ఇ ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెంకటాచలం సభాధ్యక్షులు మీ రాంబాబు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. సహకార బ్యాంకు రైతులకు ఎంతో సేవ చేయాలని వడ్డీ తగ్గించేందుకు రెండు అంచుల విధానం తేవాలని సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాజీ ఆప్ కబ్ చైర్మన్ టీడీ జనార్ధన్ గారిని కోరారు వారు రెండు అంచుల విధానం గురించి అతని పాలకవర్గంలో తీసుకున్న నిర్ణయాలు సభలో వివరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించి తీసుకొస్తామని సభలో హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ 68 సంవత్సరంలో సంఘానికి సేవ చేసిన మాజీ ఉద్యోగస్తులకు బిఎస్ రాంబాబు సంఘ ప్రధాన కార్యదర్శి రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి తెలంగాణ సహకార బ్యాంకు ఉద్యోగస్తులు యూనియన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తోట రామారావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రిటైర్ మేనేజర్ బ్యాంక్ రెడ్డప్ప సంఘ నాయకులు వారు చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా యూనిట్ అధ్యక్ష కార్యదర్శి రఘుబాబు గంగిరెడ్డి సురేష్ గణేష్ 60 మంది సిబ్బందితో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కోదండ రాముని ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని అరగొండ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా నేడు స్వామి వారు పుష్ప పల్లకి సేవపై గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ సీతారామ లక్ష్మణ సమేత కోదండ రాములు వారు అత్యంత సుందరంగా వివిధ రకాల పుష్పాలు విద్యుత్ దీపాల అలంకరణతో తయారు చేసిన పుష్ప పల్లకిపై అరగొండ గ్రామ పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ పుష్ప పల్లకి వాహన సేవకు రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. రెడ్డి వంశస్థులు కోదండ రామస్వామి ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. పుష్ప పల్లకి వాహన సేవ మంగళ వాయిద్యాలు బాణాసంచా కోలాటాల నడుమ స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డి మెగా జాబ్ మేళకు విశేష స్పందన



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మాజీ శాసనసభ్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా కుమారుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీ కాళహస్తి నియోజకవర్గం నిరుద్యోగ యువతలకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి శ్రీకాళహస్తి చుట్టు పక్కల నాలుగు నియోజకవర్గాల నుంచి నిర్యోద్యోగ యువతి యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మానికి వివిధ కంపెనీలు ప్రతినిధులు హాజర య్యారు. శ్రీకాళహస్తిలో జరిగిన జాబ్ మేళాను తిరుపతి జిల్లా కలెక్టర్, రాష్ట్ర యాదవ్ సంఘ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో దాదాపు 2000 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరయ్యారు. దాదాపు 1000 మందికి ఉద్యోగాలకు ఎంపికవ్వడం జరిగింది. ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు జిల్లా ఎస్పీతో ద్వారా ఉద్యోగ నియామక పత్రాలు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న జయంతి సంద ర్భంగా ఏర్పాటు చేసిన ఈ జాబ్‌మేళా నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం చాలా సంతో షంగా ఉందని, ఇన్ని కంపెనీలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో స్థాపించడం బొజ్జలగోపాలకృష్ణ రెడ్డి కృషి అన్నారు. మా తండ్రి జయంతి సంద ర్భంగా ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తా నని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపా రు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని

# పంబలేరు వంతెన

(మొదటిపేజీ తరువాయి)



దాదాపు 18 కోట్ల రూపాయల అంచనాలతో పునాది వేయించగలిగారు. అప్పటి నుంచి కొద్ది రోజులు శర వేగంగా సాగిన పనులు కొత్త ప్రభుత్వం(వైసిపి) ఏర్పాటుతో పనులు నత్తనడకన పడ్డాయని చెప్పవచ్చు. పడుతూ లేస్తూ గుత్తేదారుల మారుతూ వంతెన నిర్మాణం పూర్తి చేశారు. అయితే మారిన రేట్లతో గుత్తేదారు వంతెనకు రెండు వైపుల ముఖద్వారాలు (అప్రోచ్ రోడ్డుల)వద్ద రహదారి నిర్మాణం పూర్తి చేయడంలో చేతులెత్తేసినట్లు తెల్సింది. దీంతో 8 కోట్ల రూపాయల అంచనాలతో అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఉన్నట్లు తెల్సింది. ఆ ప్రతిపాధనలు ఇంకా టెండర్ దశను కూడ దాట లేదని తెల్సింది. వంతెన నిర్మాణంలో గుత్తేదారుకు బిల్లులు చెల్లించక పోవడం వలనే రహదారి నిర్మాణం నత్తనడకన సాగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పంబలేరుపై వై వంతెన నిర్మాణం పూర్తైనా చిన్న చిన్న అవాంతరాలతో సంవత్సరాల తరబడి పట్టణ ప్రజలకు అందుబాటులోకి రాకుండా పోతోంది. ప్రస్తుతం గూడూరు ఎంఎల్‌ఏగా డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తిరిగి ఎంపిక కావడంతో పట్టణ ప్రజలు తమ చిరకాల కోరిక తీరుతుందని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ వంతెన అందుబాటులోకి వస్తే గూడూరు నెల్లూరు పట్టణాల మధ్య దూరం దాదాపు 10 కిలో మీటర్లు దూరం తగ్గడమే కాకుండా పట్టణంలోనూ ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొంటున్నారు.అదే విధంగా 16వ నంబర్ జాతీయ రహదారిపై పంబలేరుకు ఆవల ఏర్పటు చేసి ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లే విద్యార్థులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వసతి గృహా(పిజి)ల్లో ఉంటూ రాక పోకలు చేస్తుంటారు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడడం నిర్లక్ష్యంగా వ్యవహరించే విద్యార్థులు ప్రమాదం బారిన పడే అవకాశం కూడ ఉంది. ఈ వంతెన అందుబాటులోకి వస్తే గూడూరు పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడ తగ్గే అవకాశం ఉందని పోలీసులు పేర్కొంటున్నారు. వెంకటగిఇర రాపూరు మార్గాల నుంచి వచ్చే భారీ వాహనాలు ప్రస్తుతం పట్టణంలో వెళ్లుతుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు కూడ చోటు చేసుకుంటున్నాయి. స్తానికుడుఐ ప్రస్తుత శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ వంతెన అప్రోచ్ రోడ్డుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పట్టణ ప్రజల చిరకాల కోరిక పరిష్కారం అయ్యేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధి హామీ పథకంలో అంతా అవకతకలే

(మొదటిపేజీ తరువాయి)

కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు షేర్ చేసుకుంటున్నారు. ఇవన్నీ కూడా మంగళవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదికలో సాక్షాత్ తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సామాజిక తనిఖీలో ప్రజలు,అధికారులు, నాయకులు, పోలీసు వారి సమక్షంలో బయటపడ్డ కఠోర వాస్తవాలు. ఈ సమస్యలపై బాధిత ప్రజలు, కూలీలు ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు తెలియపరిచారు. సామాజిక తనిఖీ ఆశాంతం తనిఖీపై



విన్నపాలు విన్న తర్వాత ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ కోట మండలంలో ఉపాధి హామీ పనుల నిర్వహణ పర్యవేక్షణపై ఏపీఓపై విరుచుకుపడ్డారు, ఇటువంటి పరిస్థితి తాను ఎప్పుడూ చూడలేదని అసహనం వ్యక్తం చేశారు. రికార్డులు మాయం కావడంపై,ఏపీవో రికార్డులను తన కస్టడీలో పెట్టుకోకపోవడంపై శాఖాపరంగా భావించి 50వేల రూపాయలు ఫైన్ చేస్తున్నామన్నారు. అలాగే ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సామాజిక తనిఖీలు నాలుగు లక్షల 50 వేల రూపాయలు రికవరీ చేయవల సిందిగా అధికారులను ఆదేశించామన్నారు. తప్పు జరిగితే విచారించి ఉద్యోగులను తొలగిస్తామన్నారు. ఆడిట్ రోజు కానరాణి ఫైల్స్ నేడు ప్రత్యక్షం కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని , వెంటనే చర్యలు చేపడతామన్నారు. ఉపాధిహామీ కూలీలు చామటోడ్చితే ఎఫ్ఐలు, టిఏలు, ఏపీఓ జీతభత్యాలు వస్తాయన్న విషయాన్ని సిబ్బంది గుర్తుపెట్టుకోవాలన్నారు. ఉపాధిహామీ కూలీలకు అన్యాయం జరిగితే మేట్లను, టిఏలను, ఎఫ్ఐలను నిలదీయాలి అన్నారు. గ్రామాలలో నిరుపేదల స్వయం సమృద్ధి కి ఉపాధి హామీ పథకం ఒక పెద్ద వరమన్నారు. నేడు ఉపాధి హామీ పథకం ఉపాధి హామీ కూలీల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. స్థానికంగా ఎఫ్ ఏ,టి ఏ,ఈ సి,ఏ పి ఓ ల పై ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఎంపీడీఓ నిరంతర పర్యవేక్షణ ఉండాలన్న. స్థానిక రిపోర్టర్లు ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, ఏపిఎం నిర్లక్ష్య ధోరణి పై ప్రశ్నించగా మండల ఉపాధి హామీ కార్యాలయమును ప్రక్షాళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిడి వరప్రసాద్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ గణేష్, పంచాయతీరాజ్ ఆఫీసర్ కిరణ్ మండల ప్రజలు ఎన్ఆర్జిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116